క్లుప్తంగా

ప్రజా సమస్యలు పట్టించుకోని పాలకులు

హాలియా : నాగార్జునసాగర్ నియోజకవర్గ వ్యాప్తంగా పలు గ్రామాల్లో ప్రజలు తాగునీటికి ఇబ్బందులు పడుతున్నా నేటి పాలకులు, అధికారులు పట్టించుకోవడం లేదని ధర్మ సమాజ్ పార్టీ నియోజకవర్గ సీనియర్ నాయకులు తలారి శంకర్ ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం హాలియా పట్టణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు ప్రజా సమస్యలను గాలికి వదిలేసి ఒకరిపై ఒకరు విమర్శించుకుంటూ ప్రజాసమస్యలను పరిష్కరించకుండా పక్కదారి పట్టిస్తున్నారని విమర్శించారు. అధికారులు వెంటనే స్పందించి గ్రామాల్లో నెలకొన్న మంచినీటి ఎద్దడిని పరిష్కరించాలని కోరారు. ఆయన వెంట పలువురు నాయకులు తదితరులు ఉన్నారు.

ఎస్ఎఫ్ఐ ఆవిర్భావ దినోత్సవం


ఆవిర్భావ వేడుకల్లో పాల్గొన్న ఎస్ఎఫ్ఐ నాయకులు


డిండి : మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో ఎస్ఎఫ్ఐ ఆవిర్భావ వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని రాజీవ్‌గాంధీ చౌరస్తా వద్ద కేక్ కట్‌చేసి వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ గౌడ్, సాయికుమార్, అజయ్, అనిల్, నరేష్, శివ, అరవింద్, సైదులు, శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

అంబేడ్కర్ జనజాతరను జయప్రదం చేయాలి


కరపత్రం ఆవిష్కరిస్తున్న నాయకులు

పెద్దఅడిశర్లపల్లి : ఈ నెల 13న నల్లగొండలో నిర్వహించనున్న అంబేడ్కర్ జనజాతరను జయప్రదం చేయాలని కేవీపీఎస్ జిల్లా అధ్యక్షుడు కొండేటి శ్రీను కోరారు. మంగళవారం మండల కేంద్రంలో జనజాతరకు సంబంధించిన కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చి 77ఏళ్లు పూర్తవుతున్న దళితులపై నేటికి వివక్ష కొనసాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు పెరికె విజయ్‌కుమార్, శివలింగం, రాజశేఖర్, శ్రీనయ్య, వెంకన్న పాల్గొన్నారు.

బాధిత పాడి రైతుకు ఆర్థిక సాయం


రైతుకు చెక్కు అందజేస్తున్న అధికారులు

చందంపేట : మండలంలోని కోరుట్ల గారమానికి చెందిన లెంకల కొండయ్య ఆవు దూడను వారం రోజుల కిందట చిరుత పులి అడవిలోకి తీసుకెళ్లి చంపింది. దీంతో ఆ రైతుకు అటవీశాఖ ఆధ్వర్యంలో మంగళవారం రూ.12వేల పరిహారంగా అధికారులు అందజేశారు. ఈ సందర్భంగా ఎఫ్ఆర్ఓ సాయి ప్రకాశ్ మాట్లాడుతూ కొన్ని రోజులుగా కోరుట్ల నక్కలగాని ప్రాంతాల్లో చిరుత సంచరిస్తున్నట్లుగా తమ దృష్టికి వచ్చిందని వాటి నమునాలను సేకరిస్తున్నట్లు పేర్కొన్నారు. రైతులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

బీజేపీతోనే పేదరిక నిర్మూలన


నియామక పత్రం అందజేస్తున్న జానయ్య

మునుగోడు: బీజేపీ మూడోసారి కేంద్రంలో అధికారంలోకి వస్తేనే దేశంలోని పేదరికం పూర్తిగా నిర్మూలించవచ్చని బీజేపీ మండల అధ్యక్షుడు పెంబళ్ల జానయ్య అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని లక్ష్మీదేవిగూడెంలో బీజేపీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించి నూతన బూత్ అధ్యక్షుడిని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా జానయ్య మాట్లాడుతూ పదేళ్లుగా ప్రధాని మోదీ పేదరిక నిర్మూలన కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారని తెలిపారు. వాటిని యథావిధిగా కొనసాగించేందుకు తిరిగి బీజేపీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో మాదగోని నరేందర్ గౌడ్, కంభంపాటి నర్సింహ, పందుల యాదయ్య, కొంపల్లి వెంకన్న, జీడిమెట్ల రమేష్, బీసం రాకేష్ పాల్గొన్నారు.

ఊరూరా ఉగాది వేడుకలు



మిర్యాలగూడ టౌన్ : శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో పూజలు చేస్తున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి


తిరుమలగిరి : పంచాంగ శ్రవణంలో పాల్గొన్న నాయకులు, గ్రామస్తులు


హాలియా : సీతారామాలయంలో పంచాంగ శ్రవణంలో పాల్గొన్న నాయకులు, మహిళలు


అడవిదేవులపల్లి : మహిషాసురమర్ధిని అమ్మవారి దేవాలయంలో..


దేవరకొండ : కోదండ రామాలయంలో పంచాంగ పఠనం చేస్తున్న అర్చకులు

మిర్యాలగూడ టౌన్ : తెలుగు నూతన సంవత్సర పర్వదినమైన ఉగాది వేడుకలను పట్టణంతోపాటు మండలంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని హౌసింగ్‌బోర్డులో గల శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయం, విద్యానగర్‌లోని శ్రీవరసిద్ధివినాయక ఆలయం, మిర్యాలగూడ మండలం వెంకటాద్రిపాలెం గ్రామంలోని మాద్విరాట్ శ్రీపోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ప్రత్యేక పూజలను నిర్వహించారు. అదే విధంగా పట్టణంలోని శ్రీకోదండ రామాలయంతో పాటు పలు దేవాలయాల్లో క్రోధినామ సంవత్సర ఉగాది పంచాంగాన్ని శ్రవణం చేశారు. ఈ కార్యక్రమంలో వెంకటేశ్వర స్వామి, శ్రీకోదండ రామాలయం అర్చకులు రాఘవాచార్యులు, కిరణ్‌కుమారాచార్యులు, డీసీసీ అధ్యక్షులు కేతావత్ శంకర్‌నాయక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీనివాస్, గడగోజు చంద్రశేఖర్, అన్నభిమోజు నాగార్జునచారి, చేర్యాల వెంకటాచారి, గోవర్థనాచారి. దేశిడి శేఖర్‌రెడ్డి, పండిత్‌రెడ్డి, పాదూరి ఇంద్రసేనారెడ్డి, దయాకర్‌రెడ్డి, కిశోర్‌రెడ్డి, జానకి రాంరెడ్డి, వెంకట్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, జనార్థన్, రమేష్‌రెడ్డి, విజయ్, రాము తదితరులున్నారు.

అడవిదేవులపల్లి : మండల కేంద్రంలోని మహిసాసురమర్ధిని అమ్మవారి దేవాలయం వద్ద మంగళవారం పురోహితులు యడవల్లి సత్యనారాయణశర్మ ఆధ్వర్యంలో శ్రీక్రోధ నామ సంవత్సరం ఉగాది పంచాంగ శ్రవణ కార్యక్రమాన్ని నిర్వహించారు. పాడిపంటలు, ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మర్రెడ్డి, వెంకటేశ్వర్లు, ఆంజనేయులు, శ్రీనివాస్ పాల్గొన్నారు.

త్రిపురారం : మండల వ్యాప్తంగా గ్రామాల్లో ఉగాది పండుగను ప్రజలు మంగళవారం అంగరంగ వైభవంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఉదయం నుంచి మహిళలు, చిన్నారులు, పెద్దలు ఆయా గ్రామాల్లోని దేవాలయాల్లో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం పంచాగ శ్రవణ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. పలు గ్రామాల్లో ఉగాది పండుగ సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

పెద్దవూర : క్రోధి నామ సంవత్సరం ఉగాది పర్వదినాన్ని మంగళవారం మండల ప్రజలు భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. వేకువ జామునుంచే మహిళలు పిండి వంటలు చేయడంలో నిమగ్నం కాగా పురుషులు ఇంటి గుమ్మాలకు మామిడి తోరణాలు, ఉగాది పచ్చడి కోసం మర్రి ఆకులతో అంటలు తయారుచేయడంలో నిమగ్నమయ్యారు. సాయంత్రం సమయంలో బ్రాహ్మణులతో పంచాంగం చెప్పించుకొన్నారు. రైతులు వ్యవసాయ పరికరాలను పూజించి పశువులను అలంకరించి వ్యవసాయ పొలాల్లో చెట్టు కొట్టడం, అరక దున్ని వ్యవసాయ పనులను ప్రారంభించారు.

తిరుమలగిరి(నాగార్జునసాగర్) : మండలంలోని అన్ని గ్రామాల్లో మంగళవారం క్రోధినామ సంవత్సరం ఉగాది పర్వదినాన్ని ప్రజలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలలో మామిడి తోరణాలు కట్టి, షడ్రుచులతో కూడిన పచ్చడిని సేవించారు. అనంతరం సాయంత్రం సమయాలలో బ్రాహ్మణులచే పంచాంగ శ్రవణం గావించారు.

చింతపల్లి : మండల కేంద్రంతో పాటు మండలంలోని గ్రామాల్లో మంగళవారం తెలుగు నూతన సంత్సరం క్రోధి నామ సంవత్సరాన్ని ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని రాజరాజేశ్వర దేవాలయంతో పాటు సాయిబాబా, వెంకటంపేట శివాలయం, నెల్వలపల్లి మల్లిఖర్జునస్వామి దేవాలయం, కుర్మేడు శివాలయం, మాల్ వెంకటేశ్వరనగర్ శివాలయం, వెంకటేశ్వరస్వామి దేవాలయాల్లో వేద పండితులు పంచాంగ శ్రవణం నిర్వహించారు. ఉగాది సందర్భంగా తెలుగు లోగిళ్లలో మామిడి తోరణాలు, ఉగాది పచ్చడితో పాటు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

హాలియా : ఉగాది పండుగ వేడుకలను మంగళవారం అనుముల మండలంతో పాటు హాలియా మున్సిపాలిటీలో ప్రజలు భక్తి శ్రద్ధలతో ఘనంగా జరుపు కున్నారు. పండుగ సందర్భంగా ప్రజలు ఇంటి గుమ్మాలకు మామిడి తోరణాలు కట్టి, ఉగాది పచ్చడిని ఆరగించారు. హాలియా మున్సిపాలిటీ కేంద్రంలోని కోదండరామస్వామి ఆలయంలో వెంకటా చార్యులు, రమణశర్మ ఆధ్వర్యంలో పంచాగ శ్రవణాన్ని చదివి ప్రజలకు రాశీ ఫలాలను తెలియజేశారు. అదే విధంగా సాయిబాబా ఆలయంలో పురోహితులు ఆధ్వర్యంలో పంచాంగ శ్రవణాన్ని చదివి ప్రజలకు రాశీ ఫలాలను తెలిపారు.

దేవరకొండ : తెలుగు నూతన సంవత్సరాది ఉగాది పర్వదినాన్ని మంగళవారం దేవరకొండ మండల పరిధిలో ఘనంగా జరుపుకున్నారు. క్రోధి నామ నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని పట్టణంలోని ఆయా దేవాలయాల్లో సాయంత్రం అర్చకులు తెలుగు నూతన సంవత్సర పంచాంగ శ్రవణం చేశారు. క్రోధి నామ సంవత్సరంలో ప్రతి ఒక్కరూ సుఖ సంతోషాలతో ఉండాలని అర్చకులు ఆశీర్వచనాలు అందించారు. ఉగాది పర్వదినం సందర్భంగా ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆయా దేవాలయాల కమిటీ సభ్యులు,అర్చకులు,తదితరులు న్నారు.

ఘనంగా కవి సమ్మేళనం

దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని మంగళవారం కవి సమ్మేళనాన్ని నిర్వహించారు. ఉగాది పర్వదినం సందర్భంగా ఏర్పాటు చేసిన కవి సమ్మేళనంలో పలువురు కవులు, రచయితలు కవితలతో ఉగాది పర్వదిన విశిష్టతను తమదైన శైలిలో వివరించారు. అనంతరం అసోసియేషన్ అధ్యక్షుడు ఎస్ వీటీ మాట్లాడుతూ కవులు తమ కవితలతో సమాజాన్ని చైతన్య పర్చాలని కోరారు. అనంతరం కవి సమ్మేళనంలో పాల్గొన్న కవులను శాలువాలు, మెమెంటోలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు పీజే శ్యాంసన్, తాళ్ల సురేష్, ఉమామహేశ్వర్, వెంకన్న, రాపోలు నిరంజన్,తదితరులున్నారు.

డిండి : మండలంలోని ప్రజలు మంగళవారం ఉగాది పండుగ వేడుకలు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ఈ సందర్భంగా సాయంత్రం సమయంలో మండల కేంద్రంలోని శ్రీ చెన్నకేశవ స్వామి ఆలయంలో పురోహితులు అజయ్‌శర్మ, చెర్కుపల్లిలో శ్రీనివాస్‌శర్మ శ్రీ క్రోధినామ సంవత్సర నూతన పంచాంగాన్ని చదివి ప్రజలకు వివరించారు. ఈ క్రమంలో ప్రజలు ఆలయానికి అధిక సంఖ్యలో తరలిరావడంతో ఆలయ ప్రాంగణమంతా భక్తులతో కిటకిటలాడింది. ఉగాది వేడుకల్లో ఎంపీటీసీలు ఏటి.రాధిక కృష్ణ, బూషిపాక వెంకటయ్య, రాములు,మల్లేష్, శ్రీనివాస్‌గౌడ్, కేశవులు, తిర్పతయ్య, లక్ష్మారెడ్డి, వెంకటేశ్వర్లు, శేఖర్, నవీన్ పాల్గొన్నారు.

కొండమల్లేపల్లి : కొండమల్లేపల్లి మండలంతో పాటు మండల కేంద్రంలో ప్రజలు మంగళవారం ఉగాది పర్వదినాన్ని భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని శ్రీ సీతారామచంద్ర మౌళీశ్వర అయ్యప్పస్వామి దేవాలయంలో పంచాంగ శ్రవణం నిర్వహించిన అనంతరం ఈనెల 16న ఆలయంలో నిర్వహించనున్న శ్రీరామ నవమి వేడుకలకు సంబంధించి దేవస్థానం కమిటీసభ్యులు పోస్టర్‌ను ఆవిష్కరించారు. శ్రీరామ నవమి సందర్భంగా ఈనెల 16, 17, 18 తేదీల్లో శ్రీ సీతారామ చంద్రస్వామి బ్రహ్మోత్సవ వేడుకలను నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఈనెల 18న పాత ఊరులోని ఆంజనేయస్వామి దేవాలయం నుంచి రథోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ మాజీ కార్యదర్శి నీలా లక్ష్మయ్య, పస్నూరి యుగేందర్‌రెడ్డి, బుచ్చిరెడ్డి, వెంకటయ్య యాదవ్, యాదగిరి, ధనుంజయ, ఆలయ పూజారులు గణపతిశర్మ, సదాశివశర్మ తదితరులు పాల్గొన్నారు.

పెద్దఅడిశర్లపల్లి : మండలంలో ఉగాది వేడుకలను మంగళవారం ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. ఉగాది పండుగ సందర్భంగా సాయంత్రం వేళలో దేవాలయాల్లో పంచాంగ శ్రవణం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ శోభారాణిఏవిరెడ్డి,ధర్మారెడ్డి,రంగారెడ్డి,పల్లె సత్యనారాయణ,పిల్లి మల్లయ్య, శ్రీనివాస్, యాదగిరి,సహదేవుడు తదితరులు పాల్గొన్నారు.

తిరుమలగిరి(నాగార్జునసాగర్): మండలంలోని అన్ని గ్రామాలలో మంగళవారం క్రోధి నామ సంవత్సరం ఉగాది పర్వదినాన్ని ప్రజలు భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలలో మామిడి తోరణాలు కట్టి, షడ్రుచులతో కూడిన పచ్చడిని సేవించారు. అనంతరం సాయంత్రం సమయాలలో బ్రాహ్మణులచే పంచాంగ శ్రవణం గావించారు.


కొండమల్లేపల్లి : శ్రీరామ నవమి వేడుకల పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఆలయ కమిటీ సభ్యులు


చింతపల్లి : పంచాంగ పఠనంలో పాల్గొన్న నాయకులు, గ్రామస్తులు


పెద్దవూర: పులిచర్లలో పంచాంగ పఠనం చేస్తున్న ఆలయ అర్చకులు


త్రిపురారం : శ్రీ కోదండరామ చంద్ర స్వామి ఆలయంలో..


డిండి : పంచాంగం వింటున్న గ్రామస్తులు


పెద్దఅడిశర్లపల్లిలో : పంచాంగం శ్రవణంలో పాల్గొన్న గ్రామస్తులు


దేవరకొండ : సన్మాన గ్రహీతలతో స్పోర్ట్స్ అసోసియేషన్ సభ్యులు


పెద్దవూర : ఎద్దులను అలంకరించి చేలో దున్నటానికి వెళ్తున్న రైతు

పంచలోహ అలంకార వస్తువుల బహూకరణ

హుజూర్‌నగర్: మండల పరిధిలోని శ్రీపడిగరాయి గుట్ట స్వయంభు శ్రీలక్ష్మీనృసింహస్వామి వారికి పట్టణానికి చెందిన నాగారపు రమేష్, నర్మద దంపతులు, వారి కుమార్తె డాక్టర్ మౌళిక, కుమారుడు శాగూర్‌లు రూ.లక్ష విలువ గల పంచలోహాలతో చేసిన కిరీటాలు, అభయ హస్తాలు, వక్షస్థలము, పాదాలు, సప్తముఖ నాగేంద్రుడికి పడగను మంగళవారం బహూకరించారు. ఈ సందర్భంగా ఆలయంలో స్వామివారికి వారు ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ పాలకవర్గం వారిని శాలువాలతో సన్మానించారు. అనంతరం ఆలయంలో పంచాంగ శ్రవణం నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ పూజారి నర్సింహామూర్తి, పాలకవర్గ సభ్యులు శాగంరెడ్డి కృష్ణారెడ్డి, జి. వెంకటరెడ్డి, పి. వెంకటేశ్వరరావు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఆంజనేయ స్వామికి ఆకుపూజ


ఆకుపూజలో పాల్గొన్న భక్తులు

హుజూర్‌నగర్‌రూరల్: మండలంలోని బూరుగడ్డ గ్రామంలో గల ఆదివరాహ లక్ష్మీనర్సింహ వేణుగోపాలస్వామి ఆలయంలో మంగళవారం ఆంజనేయస్వామికి ఆకుపూజను అర్చకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ఉదయం సుప్రభాతసేవ, ఆరాధన, మంగళశాసనం, ఆంజనేయస్వామికి పంచామృతాలు, 108 తమలపాకులతో అభిషేకం, ఆకుపూజ, గంధ సింధూరం, మన్యసూక్త పారాయణం తదితర కార్యక్రమాలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. అనంతరం పంచాగాన్ని ఆవి ష్కరించి ఉగాది వేడుకలను నిర్వహించారు. కార్యక్రమంలో అర్చకులు ముడుంబై హరీష్‌కుమార్‌చార్యులు, ఆలయ సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

అపోహలను నమ్మొద్దు


మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు

చండూరు: మున్సిపాలిటీ కేంద్రంలో అభివృద్ధి పనులు ఆగిపోయాయనే అపోహలను ప్రజలు నమ్మొద్దని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కొరిమి ఓంకారం, పట్టణ అధ్యక్షుడు అనంత చంద్రశేఖర్ అన్నారు. మంగళవారం స్థానిక ముఖ్య నాయకులతో కలిసి వారు చండూరులో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి రాజీనామాతోనే మునుగోడు నియోజకవర్గానికి రూ.570 కోట్లు వచ్చాయని గుర్తుచేశారు. టెక్నికల్ ప్రాబ్లమ్స్ వల్ల పనుల్లో కొంత ఆటంకం ఏర్పడిందని, త్వరలోనే అన్ని గాడిన పడతాయి అన్నారు. చండూరు పట్టణాన్ని రోల్ మోడల్‌గా మారుస్తానని ఇప్పటికే ఎమ్మెల్యే హామీ ఇచ్చారని తెలిపారు. ఎన్నికల కోడ్ తర్వాత నియోజకవర్గంలో అభివృద్ధి పరుగులు తీయనుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ దోటి సుజాత వెంకటేష్, ఎంపీటీసీ పల్లె వెంకన్న, మాజీ సర్పంచులు కోడి గిరి బాబు, కలిమికొండ పారిజాత జనార్దన్, నల్లగంటి మల్లేష్, నాయకులు ఆంజనేయులు, డాక్టర్ కోడి శ్రీనివాసులు, భిక్షం, సైదులు, తదితరులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ సమస్య పరిష్కరించరూ..!



చౌరస్తా వద్ద అస్తవ్యస్తంగా వెళ్తున్న వాహనాలు

కొండమల్లేపల్లి : కొండమల్లేపల్లి పట్టణం నాలుగు రోడ్ల కూడలి కావడంతో నిత్యం రద్దీగా కొనసాగుతుంది. అందులో భాగంగా 167జాతీయ రహదారి జడ్చర్ల – కోదాడ వరకు పట్టణం గుండా వెళ్లడంతో భారీగా వాహనాలు వెళ్తుంటాయి. చౌరస్తాలో ఏర్పాటు చేసిన సర్కిల్ పెద్దగా ఉండడంతో భారీ వాహనాలు మలుపుకొని వెళ్లడం ఒకింత ఇబ్బందిగా ఉండడం ద్విచక్ర వాహనాలు ఆటోలు తమ ఇష్టం వచ్చినట్లుగా నాలుగు రోడ్లకి నిబంధనలు పాటించకుండా వెళ్తుండడంతో రద్దీ తీవ్రమవుతుంది. ముఖ్యంగా సాయంకాలం వేళ పాఠశాల వాహనాలు భారీ లోడుతో వచ్చే వాహనాలు పాదాచారులకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇప్పటికైన ట్రాఫిక్ సమస్య పరిష్కరించాలని కోరారు.

పంచాంగం ఆవిష్కరించిన గుత్తా సుఖేందర్‌రెడ్డి

రామగిరి(నల్లగొండ): ఉగాది పండుగ సందర్భంగా శ్రీ వైష్ణవ సేవా సంఘం ఆధ్వర్యంలో రూపొందించిన పంచాంగాన్ని శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి మంగళవారం నల్లగొండలోని ఆయన నివాసంలో ఆవిష్కరించారు. కార్యక్రమంలో శ్రీ వైష్ణవ సేవా సంఘం ప్రధాన కార్యదర్శి వేదాంతం శ్రీనివాసచార్యులు, కోశాధికారి భాస్కరాచార్యులు తదితరులు పాల్గొన్నారు.


పంచాంగాన్ని ఆవిష్కరిస్తున్న గుత్తా సుఖేందర్‌రెడ్డి

అగ్నికి ఆహుతవుతున్న హరితహారం చెట్లు


దొండపాడు శివారులో రహదారి పొడవునా కాలుతున్న హరితహారం చెట్లు

హుజూర్‌నగర్: పర్యావరణ సమతుల్యతను కాపాడటం, పచ్చదనం పెంచడం కోసం గత ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన హరితహారం కార్యక్రమంలో భాగంగా నాటిన మొక్కలు ప్రస్తుతం చెట్లుగా మారాయి. నీడను పంచే ప్రస్తుత సమయంతో కొందరు చేస్తున్న పనులకు అవి అగ్నికి ఆహుతవుతున్నాయి. ఇంత జరుగతున్నా సంబంధిత అధికారులు పట్టించుకోవడంలేదని పర్యావరణ ప్రేమికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. చింతలపాలెం మండలంలోని దొండపాడు గ్రామ శివారులో హరితహారం చెట్లకు కొందరు అగ్గి పెట్టడంతో అవి బుగ్గిగా మారుతున్నాయి. చెట్లను కాల్చడంతో దట్టంగా వస్తున్న పొగ కారణంగా వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. అసలే వేసవి కాలంలో ఎండలు మండుతుండడం, భూగర్భజలాలు అడుగంటుతుండడంతో చెట్లను కాపాడాల్సింది పోయి ఉన్న చెట్లకు నిప్పు పెట్టడమనేది సహించరాని విషయం అని పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఆయా గ్రామాల శివార్లలోని హరితహారం మొక్కలు అగ్నికి ఆహుతవుతున్నా సంబంధిత అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని ఆరోపిస్తున్నారు. అధికారులు స్పందించి హరితహారం చెట్లకు నిప్పు పెట్టే వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

కరపత్రాలు ఆవిష్కరణ


కరపత్రాలు ఆవిష్కరిస్తున్న సభ్యులు

చండూరు : మున్సిపల్ కేంద్రంలోని కాళికాదేవి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో నిర్వహించనున్న ఉత్సవాలను జయప్రదం చేయాలని ఆలయ ఉత్సవ కమిటీ అధ్యక్షుడు సంకోజు బ్రహ్మం కోరారు. ఉత్సవ కరపత్రాలను మంగళవారం ఆలయంలో ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. ఈ నెల 11న సుప్రభా తం, గణపతి పూజ, 12న అమ్మవారి నైవేద్య నివేద న, 13న అమ్మవారి ఊరేగింపు ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు బ్రహ్మచారి, కార్యదర్శి అమృతాచారి, సత్యనారాయణ, కోశాధికారి మహేష్ కుమార్ పాల్గొన్నారు.

చలివేంద్రం ప్రారంభం

మర్రిగూడ: శ్రీ మహాలక్ష్మీ మీసేవ, కేవీఆర్ హెల్పింగ్ హ్యాండ్స్ ఆధ్వర్యంలో మంగళవారం మర్రిగూడలోని పలుచోట్ల కేవీఆర్ హెల్పింగ్ హ్యాండ్స్ అధ్యక్షుడు కొడాల వెంకట్‌రెడ్డి తన కూతురు మహాలక్ష్మీతో కలిసి చలివేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవిలో పలు ప్రాంతాల నుంచి మండల కేంద్రానికి వచ్చే ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలి వేంద్రాలను ఏర్పాటు చేశామని తెలిపారు.


చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న మహాలక్ష్మీ

నర్రా రాఘవరెడ్డికి ఘన నివాళి

రామగిరి(నల్లగొండ): తిప్పర్తి మండల కేంద్రంలోని నర్రా రాఘవరెడ్డి భవన్‌లో సీపీఎం నాయకులు మంగళవారం నర్రా రాఘవరెడ్డి వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా రాఘవరెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు నన్నూరి వెంకటరమణారెడ్డి, భిక్షం, గణేశ్, జంజిరాల సైదులు, అకిటి లింగయ్య పోకల శశిధర్, మంగమ్మ, కోట్ల గోవర్ధన్‌రెడ్డి, సంకోజు శరత్, మైల సైదులు, బైరు కాశీరాములు, కన్నెబోయిన శంకర్ తదితరులు పాల్గొన్నారు.

నల్లగొండ టౌన్ : నర్రా రాఘవరెడ్డి స్ఫూర్తితో లోక్‌సభ ఎన్నికల్లో ప్రజల కోసం పనిచేసే నాయకులను ఎన్నుకోవాలని సీపీఎం జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం నల్లగొండలోని దొడ్డి కొమురయ్య భవన్‌లో రాఘవరెడ్డి వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా రాఘవరెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం సుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ రాఘవరెడ్డి జ్ఞాపకార్థం షుగర్, బీపీ, ఫిట్స్, పక్షవాతం రోగులకు మందులు ఇస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు తుమ్మల వీరారెడ్డి, నారి ఐలయ్య, పాలడుగు నాగార్జున, సయ్యద్ హాశం, సీహెచ్. లక్ష్మీనారాయణ, ప్రభావతి, ఎండీ. సలీం, పుచ్చకాయల నర్సిరెడ్డి పాల్గొన్నారు.


నల్లగొండ టౌన్ : నివాళులర్పిస్తున్న సీపీఎం జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి

దైవ ప్రార్థనతో మానసిక ప్రశాంతత

కేతేపల్లి : దైవ ప్రార్థనతో మానసిక ప్రశాంతత లభిస్తుందని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. మంగళవారం మండలంలోని గుడివాడ గ్రామంలో నిర్వహించిన ఎల్లమ్మ పండుగలో ఆయన పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం మాట్లాడుతూ గ్రామాల్లో ప్రశాంత వాతావరణంలో పండుగలు నిర్వహించుకోవాలన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఎస్‌కే లతీఫ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శ్రీనివాస్ పాల్గొన్నారు.


పూజలు చేస్తున్న ఎమ్మెల్యే వేముల వీరేశం